# సమ్మోహనం

## ఆకెళ్ళ సూర్యనారాయణమూర్తి

పెళ్లయ్యాక మధుమతి అన్ని రోజులు భర్తకు దూరంగా వుండడం అదే మొదటిసారి.

ఇంకా వారంకూడా పూర్తి కాలేదు.

క్షణాలు యుగాలుగా గడపడం అనేది అనుభవంలోకి వచ్చింది.

ఇవాళ...

ఈ క్షణంలో అయితే...

ఆమె మనసు మనసులో లేదు.

పండగలొస్తున్నాయని ఇల్లంతా దులుపుతున్నారు. తనని ఈ గదిలో దులపమని పంపింది అమ్మ.

ఈ గదికి ఆ ఇంటి మొత్తంలో ఓ ప్రత్యేకత వుంది.

ఈ గది తలుపులు స్వర్గద్వారాలు.

తరాల ప్రణయ సామ్రాజ్యాలు ఇక్కడే ఆవిష్కరింపబడ్డాయి.

పడక బాగుంటే వాత్సాయనుడు ఆవహించినట్టు సూత్రాలు అమలు చేయవచ్చు... సుందరం మాటలు గుర్తొచ్చి ఎదురుగా మనిషి లేకపోయినా సిగ్గులమొగ్గ అయింది మధుమతి.

ఆ ఇంటికి ఎవరు వచ్చినా ఎప్పుడొచ్చినా ఒక్కరోజయినా కనీసం ఒక్క గంట అయినా అక్కడ గడపాలనుకునే గది అది.

మధుర స్మృతులని బరువుగా మోస్తున్న పందిరి మంచం అక్కడే వుంది. ఆ మంచంమీదే తరాలకి అంకురార్పణ జరిగింది.

మధుమతి సుందరంతో అక్కడే మూడురాత్రులు గడిపింది.

మూడురాత్రుల్లో అమృతధారలు అందుకుంది. రసగంగా ప్రవాహంలో ఓలలాడింది. ''ఆ పాత గది'' అని సుందరం విసుక్కున్నాడు మొదట.

''ఈ గదిలో ఏదో అద్భుత శక్తి వుంది. ఔషధాలు తీసుకుంటే వచ్చే శక్తి అడుగుపెడితేనే వస్తుంది'' అన్నాడు అడుగుపెట్టిన అరగంట నుంచి అలాంటి గదిలో.

ఇంకా కరెంటు దీపం ఉండని ఆ గదిలో

హరికేన్ లాంతరు వెలుతురులో

ఏకమై మమేకమవడం నిజంగా సుకృతమే.

ఈ గదిలోకి అడుగుపెట్టాక సుందరం మీద ఎంత ప్రేమ కలిగిందో అంత కోపం వచ్చింది.

కోపంరాదుమరి.

పండగలొస్తున్నాయని రమ్మనమని తల్లిదండ్రులు ఉత్తరం రాసారు. సుందరాన్ని రమ్మంటే రాలేదు. ఆఫీసులో పని వుందన్నాడు.


తనకి తల్లిదండ్రులు దగ్గరికి రావాలని లేకపోయినా బలవంతాన పంపాడు. అసలు ఎందుకు పంపినట్టు?

ఈమధ్య ఆఫీస్ నుంచి లేటుగా వస్తున్నాడు. కొత్తగా స్టెనో జాయిన్ అయిందట. నార్త్ ఇండి



నవరసాల్లో శృంగారానిది మొదటిస్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయలేని బంధం గల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలి గాని, మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

**అడల్ట్స్ ఓన్లీ కథ**



యన్ అనీ, హెయిర్‌స్టైల్ అదరహో అని పిలకజడ పాపాయి అని వెక్కిరించాడు కూడా.

టైట్ స్కర్ట్‌లు వేస్తుందట.

కదులుతుంటే కర్వులు, సర్కిల్స్ మతి పోగొడుతున్నాయట.

అసలు భార్య దగ్గర అనే మాటలేనా అవి. అదే అంటే-

''నీ దగ్గరనకపోతే ఆ ప్యారీతోనే అనమంటావా? అంటాను. అందాన్ని మెచ్చుకునే మగవాడికి దాసోహం అంటారు చాలామంది ఆడవాళ్ళు. నువ్వు గ్రీన్ సిగ్నల్ ఇస్తే...'' కవ్విస్తున్నట్టుగానే అన్నాడు సుందరం.

కవ్వింపే కాదు మురిపింపు కూడా.

ఎంత బాగుండేదని.

అసలు అమ్మనాన్నని వదిలిపెట్టిన బెంగ వుండేదికాదు.

ఆ గదిలో స్వర్గం నీతోనూ వుంది. నాతోనూ వుంది అని అక్కున చేర్చుకునేవాడు.

అలాంటివాడు-

విషయం పూర్తిగా తెలుపకుండా.

''నెలరోజులు వుండు. వచ్చేనెల అటు డ్యూటీ వేయించుకుని వస్తా. అందాక అక్కడే వుండు'' అని రాసాడు.

నాలుగురోజులే ఇబ్బందిగా వుంది.

నెలరోజులుంటే...

ఇప్పటికే ఎలావుంది పరిస్థితి.

సిగలో పూలు చుట్టుకుంటుంది. సుందరం వెనుకగా వచ్చి నడుము వంపులో కితకితలు పెడుతున్నాడేమోనని చూడడం.

జాకెట్ వేసుకుంటున్నప్పుడు గుండెల్లో అస్పష్టమైన బాధ.


చీర మడతల్లో విరహపు సెగలు.

అలంకరణ మీద ఆసక్తిలేదు.

అష్టవిధ నాయికల్లా ఆవేశ అభినయాలు ఆవహించినట్టు కోపం, తాపం, బెంగ సుందరాన్ని ఏకవచనంలో ఎన్ని రకాలుగా తిట్టుకోలేదు.

ఆ మనిషికి కనీసం ఇంగితం వుందా? ఇంకా నెలరోజులు ఇక్కడే వుండమంటాడా. పెళ్లయి ఎన్నాళ్లయిందని... పట్టుమని రెండేళ్లు కూడా కాలేదు. అప్పుడే ఇంత ఇదా?

మధుర స్మృతులని నెమరు వేసుకుంటూ, స్మృతులు తళుక్కుమన్నప్పుడల్లా సుందరంలేని వెలితిని తిట్టుకుంటూ తల్లి పిలిచేంతవరకూ ఆ గదిలోంచి కదల్లేదు మధుమతి.




★★★

మరో నాలుగు రోజులు గడిచాయి.

పూరింపలేని వెలితి వెంటాడుతున్నట్లు అనిపిస్తోంది.

సుందరం కావాలి. కేవలం శారీరక సుఖం కోసమే కాదు.

మనసు విప్పి మౌనంగా సంభాషించుకోవాలి.

పెదాల పదాలతో చుంబన వ్యాకరణం కొత్తగా రాయాలి.

సుందరం కావాలి.

ప్రేమించి పెళ్లి చేసుకున్న వారికన్నా పెళ్లి చేసుకుని ప్రేమించుకునేవారే సఖ్యంగా వుంటారని వారి మధ్య అనురాగం మరింత గాఢంగా వుంటుందనిపించింది.

ఎన్ని కబుర్లు చెప్పేవాడు.

ప్రణయానికి ప్రతిక్షణం సరికొత్త నిర్వచనం చెప్పేవాడు.

బ్రేక్‌ఫాస్ట్ అంటే ముద్దులట.

లంచ్‌గా కవ్వింతలు. టిఫిన్ బాక్స్‌లో అవే ఉంటాయట.

డిన్నర్‌గా కౌగిలింతల ఆరగింపులట.

అలాంటి మనిషి!

అన్నీ మరచి-

నెలరోజుల తరువాత రమ్మంటాడా

''పోస్ట్'' అన్న కేక వినిపించడంతో ఉలిక్కిపడి ఊహల్లోంచి బైట పడింది. రెండు వుత్తరాలు వచ్చాయి.

ఒకటి తండ్రి పేరున వుంది.

మరొకటి రాత చూస్తూనే గుర్తుపట్టింది.

సుందరం దగ్గర నుంచి.

ఏమని రాసుంటాడు?

ఈసారి రెండునెలలదాకా రావద్దంటాడా?

అసలేమిటీ మనిషి?

నెలరోజులదాకా రావద్దన్న కోపంతో మొదటి ఉత్తరానికి జవాబు రాయలేదు తను. అది అందలేదని మళ్లీ రాసుంటాడు. ఆవేశంతో ఉత్తరం చదవాలనిపించలేదు.

తన ప్రమేయం లేకుండానే చేతుల్లో నలిగిపోతోంది ఆ ఉత్తరం తన మనసులాగే.

వెంటనే వెళ్లి ఈ ఉత్తరాల సంగతి తేల్చేయాలి.

సుందరం దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరాన్ని మరింత కసిగా నలిపి గది మూలకి విసిరేసింది.

''ఎవరికే ఉత్తరాలు వచ్చింది?'' తల్లి గొంతు వినబడింది.

కంగారుగా గది మూలకి విసిరిన ఉత్తరాన్ని ఎవరూ చూడకుండా తన సూట్‌కేసులో పడేసింది.

''నాన్నగారికి ఉత్తరం వచ్చిందమ్మా'' అంటూ తండ్రికి వచ్చిన ఉత్తరాన్ని తీసుకుని లోపలికి నడిచింది మధుమతి.

★★★

''అదేమిటి! వున్న ఫలాన ప్రయాణమంటున్నావు? అల్లుడుగారు నెలరోజులుండమన్నారుగా?'' అడిగాడు తండ్రి.

''ఆయనేవచ్చి తీసుకువెళ్తానన్నారుగా'' ప్రయాణానికి సిద్ధమౌతున్న కూతుర్ని చూస్తూ అంది తల్లి.

A జోక్స్

**అనుకో**

జాగ్రఫీ గురించి బోధిస్తున్నది టీచర్
తలమీద చెయ్యి పెట్టి-
''ఇది ఉత్తరధృవమనుకో''
కాళ్లమీద చెయ్యిపెట్టి-
''ఇది దక్షిణ ధృవమనుకో''
ఇంతలో '' భూమధ్యరేఖ జోలికి రాకండి, టీచర్'' అరిచాడు ఓ కొంటెకుర్రాడు.

-పి.శ్రీనివాసువర్మ
(మరువల్లి)

**లెటర్**

''వాసూ! నువ్వు మద్రాస్ వచ్చి ఉద్యోగంలో చేరి రెండు సంవత్సరాలయింది కదా. నీ భార్య నిన్ను మర్చిపోయి ఉంటుందేమో?''

''ఛ! నా భార్య అలాంటిది కాదు. అలా అయితే తనకిప్పుడు ఆరోనెలని నాకు లెటర్ ఎందుకు రాస్తుంది?''

-తిరుమలరాజా రఘువర్మ
(దేవుపల్లి)

ఎవరెన్ని రకాలుగా చెప్పినా వినలేదు మధుమతి.

కారణం అడిగినా నోరు విప్పలేదు.

ఎంతో మంచి వాడనుకున్న భర్త ఇలా మారిపోవడానికి కారణం ఏమిటో తనే తేల్చుకోవాలి.

''కనీసం రెండ్రోజులు ఆగితే అల్లుడికిష్టమైన వంటకాలు చేసి పెడుదును కదా!'' అన్న తల్లి మాట చాదస్తంగా అనిపించింది మధుమతికి.

''మీ అల్లుడికి ఇష్టమైనవి ఆయనే చూసుకోగలరు'' సర్రున దూసుకురాబోయిన జవాబు నాలిక చివర బలవంతాన ఆపుకుంది. మధుమతి మొండివైఖరివల్ల తల్లిదండ్రులామె మనసును మార్చలేకపోయారు. అలాగే ఆమె ప్రయాణాన్ని కూడా.

★★★

డూప్లికేట్ కీతో తాళంతీసి ఇంట్లోకి అడుగుపెట్టిన మధుమతి చేతిలోని సూట్‌కేస్ ఓ ప్రక్కగా విసిరేసింది ఆవేశంగా.

నీరసంగా సోఫాలో కూర్చుంది. హఠాత్తుగా బయలుదేరడంవల్ల రైలు రిజర్వేషన్ దొరకలేదు. బస్సు ప్రయాణం తనకి పడదు. ఆర్టీసిలో కూర్చుని రావడంతో విపరీతమైన అలసటగా వుంది. కణతలు నొక్కుకుంటూ చుట్టూ చూసింది. ఇల్లంతా గందరగోళంగా వుంది. సామాన్లు అన్నీ చిందరవందరగా వున్నాయి. అసలే ప్రయాణపు బడలిక. దానికి తోడు ఈ చిరాకు.

కాస్త ఓపిక చేసుకుని ముందు తను ఫ్రెష్‌గా తయారయింది. ఇల్లంతా నీట్‌గా సర్దింది.

చివరగా బెడ్‌రూమ్ సర్దుతుంటే అల్మారలో బట్టల మధ్య నుంచి జారిందో పాకెట్. ఆత్రంగా విప్పి చూస్తే చూడముచ్చటైన డిజైన్స్‌తో వున్న కొత్త దుప్పటి కనిపించింది.

ఎందుకొన్నట్టు.

ఆలోచిస్తున్న మధుమతి దృష్టి అల్మారాలో వున్న మరో చిన్న పాకెట్‌పై పడింది.

చేతిలో వున్న కొత్త దుప్పటిని కోపంగా డబుల్‌కాట్ మీదకి విసిరి చిన్న పాకెట్ అందుకుంది. అందంగా ప్యాక్ చేసి వుందది. దాన్ని కోపంగా చింపింది.

**సిగలో పూలు చుట్టుకుంటుంది. సుందరం వెనుకగా వచ్చి నడుము వంపులో కితకితలు పెడుతున్నాడేమోనని చూడడం. జాకెట్ వేసుకుంటున్నప్పుడు గుండెల్లో అస్పష్టమైన బాధ. చీర మడతల్లో విరహపు సెగలు. మధుమతి నవ్వేసి వయ్యారంగా బెడ్‌రూంలోకి నడిచింది. వెనుకే సుందరం....లైట్లు ఆరిపోయాయి.**

రెండు సెంటు సీసాలున్నాయి.

సీసాలమీద ఏదో విదేశీ పేరు కనిపించింది. సుందరం ఇవన్నీ ఎందుకు కొన్నట్టు? ఎవరికోసం కొన్నట్టు? కొంపదీసి తను లేకుండా చూసి సుందరం...

తన ఊహ నిజమౌతుందా?

అందుకేనా తనని రావద్దంటూ ప్రత్యేకంగా ఉత్తరాలు రాసాడు.

క్షణాల్లో ఉక్రోషం పెరిగిపోయింది.

సుందరం రాగానే అటో ఇటో తేల్చుకోవాలి.

''మధూ''

ఉలిక్కిపడి చూసింది మధుమతి.

ఎదురుగా చిరునవ్వుతో సుందరం.

''ఉత్తరం'' సోఫాలో మధుమతి పక్కనే కూర్చోబోతూ అడిగాడు.

''రెండునెలలదాకా రావద్దని రాసారుగా'' అంటూ కోపంగా దూరంగా జరిగింది.

''రెండు నెలల దాకానా?'' సుందరం ఆశ్చర్యంగా అడిగాడు.

''అవును. మొదటి ఉత్తరంలో నెల రోజులు వుండమన్నారు. రెండో ఉత్తరంలో రెండు నెలలు. మర్చిపోయారా?'' పిచ్చిగా అరిచింది మధుమతి.

''మొదటి ఉత్తరం కరెక్టే. రెండోది నువ్వు చదవలేదు కదూ!'' నవ్వుతూ అన్నాడు సుందరం.

''చదవాల్సిన అవసరంలేదు. అయినా ఇంత సీరియస్‌గా మాట్లాడుతుంటే మీకు నవ్వెలా వస్తోంది? మర్యాదగా నాకు నిజం తెలియాలి'' ఆవేశంగా అంది మధుమతి.

పసిమిఛాయలో వున్న మధుమతి ఆవేశపడుతుంటే బుగ్గలు కంది ఎర్రబడి వింతగా కనిపించడంతో తెరలు తెరలుగా నవ్వుతున్నాడు సుందరం.

నవ్వి నవ్వి ఇంక నవ్వలేనట్టుగా ఆగి-

''పిచ్చి మధూ! మొదటి ఉత్తరంలో నెలరోజులు వుండమని రాసిన మాట నిజమే. అందుకు కారణం రెండోది చదివితే తెలిసేది'' అన్నాడు సుందరం.

మధుమతి కోపంగా తల తిప్పుకుంది.

''ఇలా నా కళ్లల్లోకి చూడు నీకే తెలుస్తుంది''

సుందరం మధుమతి ముఖాన్ని తనవైపు తిప్పుకున్నాడు. అప్పటికి వర్షించడానికి సిద్ధమైన ఆమె కళ్లు చూసి చలించిపోయాడు సుందరం.

''మధూ'' అన్నాడు అక్కున చేర్చుకుంటూ.

కాలం క్షణాల్లో ఒదిగి కరిగిపోతోంది.

భోజనాలయ్యాక సుందరం ఒడిలో తల పెట్టుకుని తను నలిపి పారేసిన రెండో ఉత్తరాన్ని రెండోసారి చదువుతోంది మధుమతి.

''ప్రియమైన మధు...

పుట్టింటికి వెళ్లిన నువ్వు వారంరోజుల్లో రమ్మని చెప్పి నెలరోజులు దాకా రావద్దని రాసాను. అలా రాయడానికి నేనెంత కష్టపడ్డానో నీకు తెలుసా? మనలాంటి మామూలు మనుషుల జీవితాల్లో మిగిలిన ఏకైక థ్రిల్ ఒక్కటే. అదే శృంగారం. ఎంత అనురాగ దాంపత్యమైనా రోజూ చేసే శృంగారం కొన్నాళ్లకి రొటీన్‌గా మారిపోతుంది. అది కూడా ఒక నిత్యకృత్యం అవుతుందేమోకానీ అనుభూతిగా మిగలదు. అప్పుడు జీవితం మరింత చప్పగా మారుతుంది. అందుకే కొంత వ్యవధిని కోరుకున్నాను. మన జీవితాన్ని సమ్మోహనం చేసుకోవడం మన చేతుల్లోనే వుంది. నువ్వు దగ్గరలేనితనమనే అనుభవాన్ని ఎంజాయ్ చేయాలనుకున్నాను. విరహము కూడా సుఖమేకాదా! నిజానికి నువ్వు దూరమన్న ఆ అనుభవం నిన్ను మరింత దగ్గర చేసింది. క్షణ క్షణం నిరీక్షణం మరింత భారమైంది. ఆ భారాన్ని భరించలేక నిన్ను వెంటనే బయలుదేరి రమ్మంటున్నాను'' మిగతా విషయాలేమీ చదువలేదు.

''అమ్మాయిగారి అనుమానాలు అన్నీ తీరినట్టేనా'' బుగ్గమీద చిటికవేస్తూ అన్నాడు సుందరం.

సమాధానం ఇవ్వకుండా మరింతగా ఒదిగిపోయింది మధుమతి ముసిముసిగా నవ్వుతూ.

''అవతల అన్యాయం జరిగిపోతోంది'' గుసగుసగా అన్నాడు సుందరం.

ఉలిక్కిపడి చూసింది మధుమతి.

''నిజం'' రెట్టిస్తూ అన్నాడు.

సుందరం ఒడిలోంచి మధుమతి కంగారుగా లేచింది.

అది చూసి పెద్దగా నవ్వేస్తూ సుందరం-

''ఆ... అపూర్వమైన కాలానికి, కొత్త దుప్పటికీ, అత్తరు సువాసన స్ప్రేలకీ, ఇంకా...'' అంటూ చెవిలో చిన్నగా చెప్పాడు సుందరం. మధుమతి నవ్వేసి వయ్యారంగా బెడ్‌రూంలోకి నడిచింది.

వెనుకే సుందరం.

కొద్ది క్షణాల తరువాత-

ఆ ఇంట్లో లైట్లు ఆరిపోయాయి. ★